www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
మంగళవారం | 27 | జనవరి | 2026 పేజీలు : 8

## మేడారం భక్తులకు అందుబాటులో ఆర్టీసీ బస్సులు



- ప్రజా రవాణాలో ఆర్టీసీ పాత్ర కీలకంగా ఉండాలి
- ఎంఎల్‌ఏ కూనంనేని
- ఘనంగా మేడారం ప్రత్యేక బస్సులు ప్రారంభం

2 లో

# ఘనంగా గణతంత్ర దినోత్సవం





### -వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల పతాక



గణతంత్ర దినోత్సవాన్ని జిల్లాలో ఘనంగా నిర్వహించారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం వాడ వాడలా మువ్వన్నెల పతాకం రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాల, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఖమ్మం పరేడ్ మైదానంలో కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా కలెక్టరేట్ వద్ద అదనపు కలెక్టర్ శ్రీజ జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ప్రైవేటు విద్యాలయాన్నింటిలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందజేశారు. సిపి సునీల్ దత్ పరేడ్ మైదానంలో గణతంత్ర ఉత్సవాల్లో పాల్గొనగా సిపి కార్యాలయం వద్ద అడిషనల్ డిసిపి లా అండ్ ఆర్డర్ ప్రసాదరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కొత్తగూడెం పరేడ్ మైదానంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, పోలీస్ కార్యాలయం వద్ద ఎస్‌పి రోహిత్ రాజ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

2 లో

-ప్రజాపక్షం/ఖమ్మం



## మున్సిపాలిటీల్లో ఆమె నిర్ణేత

### -అన్ని మున్సిపాలిటీల్లోనూ మహిళా ఓటర్లే అధికం



**ప్రజాపక్షం/ ఖమ్మం :** మున్సిపల్ ఎన్నికల్లో విజేతను మహిళలే తేల్చనున్నారు. ఎన్నికలు జరగనున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఒక కార్పోరేషన్, రెండు మున్సిపాలిటీల్లోనూ, ఖమ్మంజిల్లాలో ఎన్నికలు జరగనున్న ఐదు మున్సిపాలిటీలలోనూ మహిళ ఓటర్లే అధికంగా ఉన్నారు. మూడొంతుల వార్డులలో మహిళ ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉంది. మహిళ ఓటర్ల మొగ్గుపైనే మున్సిపల్ ఫలితాలు ఆధారపడి ఉంటాయి. రాజకీయ పార్టీలు మహిళలను ఆకట్టుకునే పనిలో పడ్డాయి. మహిళ ఓట్లు రాబట్టగలిగితే

మిగతా 2లో..

### ఏదులాపురం మున్సిపాలిటీని

## రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతా



**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** రాబోయే రోజుల్లో ఏదులాపురంమున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన మున్సిపాలిటీగా తీర్చుదిద్దడమే తన లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం మున్సిపాలిటీపరిధిలోని పలు ప్రాంతాల్లో సుమారు రూ.2.5కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసిరోడ్లు, డ్రైనేజీ పనులకు

- రూ.2.5కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- అర్హులైన ప్రతి పేదవానికి ఇళ్లస్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...కమిషన్ల కోసమే గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం కాళేశ్వరం

మిగతా 2లో..

# ఘనంగా గణతంత్ర దినోత్సవం

## రూ. 162.54 కోట్లతో పాలేరు లింక్ కెనాల్ పనులు

**-జిల్లా అభివృద్ధికి ప్రణాళికాబద్ధ చర్యలు**
**-సన్నవడ్లకు బోనస్ - గ్యాస్ సబ్సిడీ**
**-గణంత్ర దినోత్సవంలో**
**కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** మున్నేరు జలాలను సద్వినియోగం చేసుకునేందుకు రూ.162.54 కోట్లతో మున్నేరు, పాలేరు లింక్ కెనాల్ పనులను చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. దీనితో వృథాగా పోతున్న 50 టిఎంసిల మున్నేరు జలాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు 38వేల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని తెలిపారు. రూ.120 కోట్ల విద్యుత్ భారం తగ్గుతుందని ఆయన తెలిపారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఖమ్మం పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సన్నవడ్లు పండించిన 39475 మంది రైతులకు రూ. 113.57 లక్షల బోనస్‌ను రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఏడాది నూతనంగా ఎనిమిదిన్నర వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును విస్తరిస్తున్నట్లు ఆయన తెలిపారు. నిరుపేదలైన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం సన్నబియ్యం అందిస్తుందన్నారు. ఇప్పటికీ 55494 రేషన్ కార్డులను జారీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా 2.43 లక్షల మంది గ్యాస్ సబ్సిడీ పొందుతున్నారని ఇందుకు ప్రభుత్వం రూ. 26.31 కోట్లు ఖర్చు చేస్తుందని ఆయన తెలిపారు. మహిళలకు ఉచిత ప్రవేశం కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. సీతారామ ఎత్తిపోతల పథకాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేయడంతో పాటు మధ్యతరహా ప్రాజెక్టులైనా వైరా, లంకాసాగర్ ప్రాజెక్టులకు అనుసంధానం చేస్తామని తెలిపారు. సత్తుపల్లికి సాగునీటిని అందించే ప్యాకేజీ 9, 10 పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే మంచుకొండ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా జిల్లాలో 29వేల మంది రోగులకు రూ. 85.52 లక్షల కోట్లు ఖర్చు చేసినట్లు ఆయన తెలిపారు. విద్య, వైద్యం, ఆరోగ్యానికి అంత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని అయితే విద్య,వైద్య రంగాల్లో మరింత పురోగతి సాధించాల్సి ఉందన్నారు. మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఉత్పత్తికి ప్రణాళికలు చేపట్టామని బోనకల్ మండలాన్ని పూర్తి సోలార్ విద్యుత్ గ్రామాలుగా తయారు చేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ములుగుమాడులో రీ సర్వే జరిపి రైతులకు వ్యక్తిగతంగా మ్యాప్స్‌తో కూడిన వివరాలను అందించినట్లు ఆయన తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా లబ్ది కలిగిస్తున్నామని ఖమ్మంలో రూ. 31 కోట్లతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్‌ను నిర్మించామని రాబోయే రోజుల్లో మధిర, తిరుమలాయపాలెం, ఏన్కూరు, సత్తుపల్లిలో కూడా ఏటిసి సెంటర్లను నిర్మించనున్నామన్నారు. వెలుగుమట్ల అర్బన్ పార్కులో నాలుగు కోట్లతో సైకిలింగ్ ట్రాక్‌లు, జిమ్ విస్తరణ తదితర సదుపాయాలను కల్పించనున్నట్లు తెలిపారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ పాఠశాలల్లో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తిని చాటాయి. వివిధ రంగాలలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన వారికి పురస్కారాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు శ్రీజ, శ్రీనివాసరెడ్డి, నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డిఎఫ్‌వో సిద్దార్థ్ విక్రం సింగ్, అడిషనల్ డిసిపి ప్రసాద్, జెడ్పిసిఈవో దీక్షారైనా తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో జిల్లా పురోభివృద్ధి

**- ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరేలా కృషి**
**- జాతీయ జెండా ఎగురవేసిన కలెక్టర్**
**జిల్లా వ్యాప్తంగా గణతంత్ర సంబురాలు**

**ప్రజాపక్షం/కొత్తగూడెం :** భారత 77వ గణతంత్ర వేడుకలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐడిఓసిలో కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పి కార్యాలయంలో ఎస్‌పి రోహిత్ రాజ్, ఐటిడిఏలో పిఓ బి రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ట, ఏఎస్‌పి కార్యాలయంలో ఏఎస్‌పి విక్రాంత్ సింగ్ కుమార్ తో పాటు పలు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు పలు విద్యాసంస్థల్లో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. జిల్లా కేంద్రంలోని ప్రగతి మైధానంలో కలెక్టర్ జితేష్ వి పాటిల్ పోలీస్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి ఒక ధృజమైన రాజ్యాంగం కావాలని భావించి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేసి డా.బి ఆర్ అంబేద్కర్ నేతృత్వంలో ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని రూపొదించారని అన్నారు. ప్రజలకు హక్కులు, స్వేచ్ఛ, నాయ్యం, గౌరవాన్ని కల్పించేందుకు రూపొందించిన ఈ రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది అయిందని చెప్పారు. జిల్లా అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతుందని, ఇందు కోసం ప్రభుత్వ ఉద్యోగులు చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఉద్యోగులు ప్రజా సంక్షేమం కోసం పాటుపడాలని సూచించారు. మహిళా సంక్షేమం దిశగా అమలువుతన్న మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళకు ఆర్టీసి బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కొనసాగుతోందన్నారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంగా రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్యక్రమం అమలవుతోందని, కార్పోరేట్ స్థాయి వైద్య సేవలు, ఉచిత పరీక్షలు, ఆరోగ్య శిబిరాలు, మహిళా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ నిరంతరం ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వ భద్రత తీసుకుంటోందన్నారు. వ్యవసాయ రంగంలో ప్రభుత్వ విధానాలు అమలువుతున్నాయని, రైతు రుణమాఫీ, రైతు బీమా, వ్యవసాయ యాంత్రీకరణ, రైతు వేదికల ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతు ప్రభుత్వంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. సీతారామా ఎత్తిపోతల పథకం ద్వారా కాలువ పనులు పూర్తి చేసి పంపు హౌస్‌లను ప్రారంభించడం జరిగిందని, జిల్లాలో కొత్త ఆయకట్టును పెంచేందుకు చెరువులు, ఆయకట్టు స్థిరీకరణకు సాగునీటి వసతులు కల్పించేందుకు ఉప కాలువల పనులు సాగుతున్నాయని తెలిపారు. మారుమూల జిల్లాగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న అన్ని రకాల పథకాలు, సదుపాయాలు అర్హుల దరిచేరడమే లక్ష్యంగా, ఆర్థిక పురోభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. అనంతరం ఆట్టుకునేలా వివిధ పాఠశాలలకు చెందిన చిన్నారులు ప్రదర్శించిన కళారూపాలను తిలకించిన ఆయన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ అభినందించారు. అదే విధంగా మైధానంలో ఏర్పాటు చేసిన పలు రకాల స్టాల్స్‌ను తిలకించారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేసే సిబ్బందిని ఉత్తమ ఉద్యోగ ప్రశంసా పత్రాలను అందిజేసిన అనంతరం వయోవృద్ధులకు షాలువాలు కప్పి గౌరవించారు. కార్యక్రమంలో ఎస్‌పి రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల రావు, విద్యాచందనతో పాటు జిల్లాలోని పలు శాఖల ప్రధాన అధికారులు, ఉద్యోగులు, పోలీసులు, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

**ఎస్పి కార్యాలయంలో :** జిల్లా కేంద్రంలోని ఎస్పి కార్యాలయంలో ఎస్పి రోహిత్ రాజ్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉంటోందని, జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలో చోటు చేసుకోకుండా నిత్యం భద్రత కల్పిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీస్ సిబ్బంది, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఏదులాపురం మున్సిపాలిటీని రోల్‌మోడల్‌గా తీర్చిదిద్దుతా

**(మొదటిపేజీ తరువాయి)**
కట్టిందని ఆరోపించారు. కాళేశ్వరం కడితే కమీషన్లు వస్తాయి ఇళ్లు కడితే కమీషన్లు రావాని గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. పేదవారి కష్టం తెలిసిన ప్రభుత్వం తమదని, అందుకే అర్హులైన ప్రతి పేదవానికీ ఇళ్లతో పాటు ఇళ్ల స్థలాలు కూడా ఇస్తామని ప్రకటించారు. రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సంక్షేమపథకాల అమలులో ఇందిరమ్మ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. గత ప్రభుత్వం రైతు బంధు కింద రూ.10వేలు మాత్రమే ఇస్తే, తమ ప్రభుత్వం రైతు భరోసా కింద రూ.12వేలు అందిస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల దీవెనలు తమ ప్రభుత్వంపై ఉండాలని కోరారు.

**రూ.2.5కోట్లతో శంకుస్థాపనలు...**
ఈ పర్యటనలో భాగంగా నారాయణపురంలో రూ.22.6లక్షలతో సీసీడ్రైన్లు, ఎస్‌సీ, బీసీ కాలనీలో రూ.72లక్షల వ్యయంతో అంతర్గత సీసీ రోడ్లు డ్రైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే గుదిమళ్ళలో రూ.44.55లక్షలతో ఇందిరమ్మ కాలనీ1లో రూ.75.85లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న అంతర్గత సీసీరోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించారు. వీటితో పాటు నంద్యాతండాలో రూ.26.55లక్షల వ్యయంతో డ్రైన్లు, జంగాల కాలనీలో రూ.14.10లక్షలతో సిసిరోడ్లు, డ్రైన్లు పనులకు శంకుస్థాపన చేశారు.

## మున్సిపాలిటీల్లో 'ఆమె' నిర్ణేత

**(మొదటిపేజీ తరువాయి)**
తాము విజయం సాధించవచ్చునన్న భావనలో రాజకీయ పార్టీలు ఉన్నాయి. తొలిసారి ఎన్నికలు జరగనున్న కొత్తగూడెం కార్పోరేషన్‌లో 60 వార్డులకు గాను మొత్తం 134774 ఓట్లు ఉండగా ఇందులో మహిళ ఓటర్లు 70314 కాగా పురుష ఓటర్లు 64431 మంది మాత్రమే ఉన్నారు.

**మున్సిపాలిటీల వారీగా మహిళ, పురుష ఓటర్ల సంఖ్య ఈవిధంగా ఉంది.**

| క్ర.సం. | డివిజన్లు | మున్సిపాలిటీలు | పురుషులు | మహిళలు | మొత్తం |
|---|---|---|---|---|---|
| 1. | 60 | కొత్తగూడెం | 64431 | 70314 | 134774 |
| 2. | 20 | కల్లూరు | 9081 | 9785 | 18866 |
| 3. | 20 | వైరా | 11696 | 12991 | 24689 |
| 4. | 32 | ఏదులాపురం | 21742 | 23511 | 45256 |
| 5. | 23 | సత్తుపల్లి | 13620 | 15195 | 28830 |
| 6. | 22 | మధిర | 12251 | 13426 | 25679 |
| 7. | 24 | ఇల్లందు | 16622 | 17469 | 33723 |
| 8. | 22 | అశ్వారావుపేట | 8085 | 8761 | 16850 |

## మేడారం భక్తులకు అందుబాటులో ఆర్టీసీ బస్సులు



**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** ఆసియా ఖండంలోనే అతిపెద్ద జాతరగా పేరుగాంచిన మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు వెళ్ళే భక్తులు కోసం కొత్తగూడెం ఆర్టీసీ డిపో పరిధిలో ప్రత్యేక బస్సులు సర్వీసులు నడపం అభినందనీయమని ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. సోమవారం స్థానిక డిపో పరిధిలో ప్రత్యేక బస్సు సర్వీసులను ఆయన పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ జాతర సమయంలో భక్తులకు ఎలాంటి రవాణా ఇబ్బందులు తలెత్తకుండా యాజమాన్యం ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రైవేటు వాహనాల్లో కంటే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం ఎంతో సురక్షితం అని, భక్తుల రద్దీకి అనుగణంగా బస్సులను నడపాలని సూచించారు. కార్మికులు, పేద ప్రజలు ప్రధానంగా ఈ జాతరకు అధిక సంఖ్యలో తరలివస్తారని వారి సౌకర్యార్థం బస్టాండ్ ఆవరణలో మంచినీరు,నీరు, మెడికల్ క్యాంపు వంటి సదుపాయాలు కల్పించాలన్నారు. జాతర ముగిసే వరకు నిరంతరం బస్సు సర్వీసులు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రాజ్యలక్ష్మి, మెకానిక్ పోర్‌మెన్ వాకా వెంకటేశ్వర్లు, వై నాగేశ్వరరావు, కే మోహన్ రావు, విజయలక్ష్మి, ఎంప్లాయిస్ యూనియన్, సిపిఐ నాయకులు, కందుల భాస్కర్, గెద్దాడు నగేష్, యూసుఫ్, ధర్మరాజు, అన్నెం లక్ష్మి నారాయణ, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అధికారిగా ఎన్. రజనీ కుమారి

**- ఆలయాల అభివృద్ధికి కృషి**



**ప్రజాపక్షం/పాల్వంచ :** మండల పరిధి కేశవాపురం, జగన్నాధపురం గ్రామాల మధ్యన కొలువై ఉన్న ( శ్రీ కనకదుర్గ ) పెద్దమ్మతల్లి దేవాలయంలో కార్యనిర్వాహణాధికారిగా విధులు నిర్వహిస్తున్న ఎన్. రజనీకుమారి ఉత్తమ ఈఓగా ఎంపికైనారు. ఈ మేరకు గంతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్‌వి. పాటిల్ చేతుల మీదుగా అవార్డును అందుకొన్నారు. దీనితో ఆలయ ధర్మకర్తల మండలి, ఆలయ ఉద్యోగులు, సిబ్బంది హర్షం వెలిబుచ్చారు. ఆలయాల అభివృద్ధికి చేసిన కృషి ఫలితంగా అవార్డును కైవసం చేసుకొన్నారని చెప్పారు.

## ఆటలతోనే ఆరోగ్యం

**ప్రజాపక్షం/కారేపల్లి:** ఆటలు ఆడటం ద్వారా ఆరోగ్యంగా ఉంటారని వైరా మాజీ ఎంఎల్‌ఏ రాములు నాయక్ అన్నారు. సోమవారం మండల పరిధిలోలని తోడీతలగూడెం గ్రామంలో సర్పంచ్ బానోత్ ప్రియాంక కుమార్ ఆధ్వర్యంలో నాలుగు మండల స్థాయి క్రికెట్ పోటీలను ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ ఆటలు ఆడటం ద్వారా ఆరోగ్యంగా ఉండటమే కాకుండా మానసిక శారీరక ధృఢంగా ఉంటారని అన్నారు. నాయకులు అజ్మీర వీరన్న, భూక్యా రాం కిషోర్, వాంకుడోత్ విజయ్, గుగులోత్ హరు, రవి, రాహుల్, సుజాత, కళ్యాణ్, సుధాకర్, థామస్, తదితరులు పాల్గొన్నారు.

## డాన్‌బోస్కోలో గణతంత్ర దినోత్సవ సంబరాలు



ప్రజాపక్షం/ తల్లాడ : తల్లాడ మండలంలోని పినపాకలోని డాన్‌బోస్కో పాఠశాల నందు ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ ఉత్సవాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాన్‌బోస్కో విచారణ గురు ఫాదర్ రాజేష్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ముందుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ రాజ్యాంగంలోని నాలుగు స్తంభాలైన న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావములతో కూడిన నాలుగు అంశాలపై తనదైన శైలిలో సభాముఖంగా సందేశం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆక్సిలియం సేవాసదన్ సపీరియన్ సిస్టర్ కమల, పాఠశాల అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ రాజీవ్, హెచ్ఎం ప్రదీప్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడలో ఘనంగా గణతంత్ర వేడుకలు



ప్రజాపక్షం/ తల్లాడ : 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సోమవారం తల్లాడ మండల సర్పంచ్‌లు, అధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు. తల్లాడ తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కరుణాకర్‌రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ శ్రీధర్ రాజు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై వెంకటకృష్ణ, వ్యవసాయశాఖ కార్యాలయంలో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు మువ్వెన్నెల జెండాలను ఎగరవేశారు. అంతేకాకుండా మండలంలోని అన్ని గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచ్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహనీయుల సేవలను గుర్తు చేసుకున్నారు.

## నల్లగట్లకు ఉత్తమ సేవా పురస్కారం



ప్రజాపక్షం/ తల్లాడ : ఖమ్మం జిల్లా 108 అంబులెన్స్ సర్వీస్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఖమ్మం పోలీస్ పరేడ్ మైదానంలో జిల్లాస్థాయి అత్యుత్తమ సేవలుఅందించిన వారికి సేవా పురస్కారాలు అందించారు. తల్లాడ 108లో ఇఎంటి ఎమర్జెన్సీ మెడికల్ టెక్నిషియన్‌గా పనిచేస్తున్న నల్లగట్ల రామారావు ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ చేతుల మీదుగా 108 సర్వీస్ జిల్లా మేనేజర్ అవులూరి దుర్గా ప్రసాద్, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ షేక్.నజీరుద్దీన్ సమక్షంలో ఉత్తమ సేవా ప్రశంసాపత్రం అవార్డులు అందచేశారు. తల్లాడ మండల గ్రామాల వాసులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

## పాల్వంచ ప్రభుత్వ కళాశాలకు అవార్డుల పంట



ప్రజాపక్షం/పాల్వంచ : పాల్వంచ ప్రభుత్వ అటానమస్ డిగ్రీ కళాశాలకు జిల్లా స్థాయిలో నాలుగు ప్రతిష్టాత్మకమైన అవార్డులు వరించాయి. గణతంత్ర దినోత్సవం సంధర్భంగా సోమవారంజిల్లా కలెక్టర్ జితేష్‌వి. పాటిల్ చేతుల మీదుగా అవార్డులను అందుకొన్నారు. కళాశాలలో అద్యాపకులు, సిబ్బంది వివిధ విభాగాల్లో విశేష సేవలను అందించారు. వీరి సేవలను గుర్తించి అవార్డులకు ఎంపిక చేశారు. ఉత్తమ ప్రిన్సిపాల్‌గా పోలారపు పద్మ, ఉత్తమ సూపరిండెంట్‌గా విజయ్ ప్రసాద్, ఉత్తమ లైబ్రేరియన్‌గా బి. కొండలరావు, ఉత్తమ అద్యాపకులుగా వేముల కామేశ్వరరావులకు కలెక్టర్ అవార్డులను అందజేశారు. కాగా వ్యాస రచనలో కళాశాలకు చెందిన బికామ్ విద్యార్థి జీవన్‌కు మొదటి, బిజెడ్‌సి తృతీయ సంవత్సరానికి చెందిన ఆయేషాకు ద్వితీయ బహుమతి, వకృత్వ పోటీలో వినయ్ తేజ్‌కు మొదటి, నస్రీన్‌కు ద్వితీయ బహుమతి కైవసం చేసుకొన్నారు.

## ప్రశంసా పత్రాలు అందుకున్న మండల ఉద్యోగులు



ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లి మండలంలో విధులు నిర్వహిస్తున్నటువంటి వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులకు గణతంత్ర దినోత్సవ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంగా జరిగిన కార్యక్రమంలో ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. వివరాలు ఇలా కలెక్టర్ జితేష్ వి పాటిల్ , జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ చేతుల మీదుగా అన్నపురెడ్డిపల్లి మండలంలో విధులు నిర్వహిస్తున్నటువంటి మండల అభివృద్ధి అధికారి కె మహాలక్ష్మి , ఎర్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నటువంటి జూనియర్ అసిస్టెంట్ షేక్ మీరా సాహెబ్, అన్నపురెడ్డిపల్లిలో ఉన్నటువంటి ప్రముఖ పుణ్యక్షేత్రంలో శ్రీ బాలాజీ వెంకటేశ్వరస్వామి ఆలయం ప్రధాన అర్చకులు ప్రసాదాచార్యులు శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి శివాలయంలో విధులు నిర్వహిస్తున్నటువంటి జూనియర్ అసిస్టెంట్ సంపత్‌లు ఉత్తమ ఉద్యోగులుగా ప్రశంసా పత్రాలను అందుకున్నారు. ఈసందర్భంగా వీరికి మండల ప్రజలు ప్రశంసలను తెలియచేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించిన కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# చైర్‌పర్సన్ పీఠంపై తీవ్ర ఉత్కంఠ..!

- ఏదులాపురం మున్సిపాలిటీ ఎన్నికల వేళ తెరపైకి కులాంతర వివాహాల చర్చ
- వేగంగా మారుతున్న రాజకీయ సమీకరణాలు





ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ : త్వరలో జరగబోవు ఏదులాపురంమున్సిపాలిటీ ఎన్నికల వేళ ఎస్సీ మహిళా చైర్మన్ పీఠం అభ్యర్థిత్వంపై ఇప్పుడు తీవ్ర స్థాయిలో చర్చ జరుగుతుంది. ఎస్సీ మహిళా రిజర్వ్ అయిన వారే అర్హులా? లేకపోతే? జనరల్‌వార్డుల్లో ఎస్సీ మహిళా పోటీ చేసి గెలిచినవారు చైర్మన్ పదవికి అర్హత ఉన్న ప్రశ్న ప్రజల మెదడులను తొలుస్తుంది. దీనికి కారణాలు లేకపోలేదు ఎందుకంటే ఎస్సీ మహిళలు కులాంతర వివాహాలు చేసుకున్న భర్తలు ఆర్థిక, బలమైన సామాజిక వర్గాలు కావడంతో తమ భార్యను చైర్మన్ పీఠానికి యత్నిస్తున్నారు. వీరికి సామాజిక వర్గంతో పాటు, ఆర్థిక బలం జనరల్ స్థానాల్లో పోటీ చేయగల సత్తువ ఉన్నది. ఈ నేపథ్యంలోనే కులాంతర వివాహం చేసుకున్న అభ్యర్థుల వైపు ఆనందం వెల్లివిరుస్తుంది. అదే క్రమంలో రిజర్వేషన్ పొంది. అదే పేరును మోస్తున్న వారు కలవరానికి గురవుతున్నట్లు తెలిసింది. అలాగే కాంగ్రెస్ పార్టీలోకి ఎస్సీలు పెద్ద ఎత్తున చేరుతుండటం ఇందుకు బలాన్ని చేకూరుస్తున్నాయి.

### రిజర్వేషన్ ఇలా...

ఖమ్మంరూరల్ మండలంలోని 12గ్రామాలను కలిపి ఏదులాపురం మున్సిపాలిటీగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఏర్పాటు చేపించిన విషయం విధితమే. సంవత్సర కాలం పాటు ప్రత్యేక అధికారుల పాలనలో కొనసాగి నేడోరేపో ఎన్నికల నోటిఫికేషన్ రాబోతున్న వార్తలు వినిపిస్తున్నాయి. 32వార్డుల్లో పోటికై అర్హతను పొందే ప్రధాన ఘట్టమైన రిజర్వేషన్లు తేలాయి. ఏడు వార్డులు ఎస్‌సీ, ఎస్‌టీ మూడు, బీసీ ఆరు, పదహారు జనరల్ స్థానాలుగా కేటాయించారు. అలాగే ఎస్సీ మహిళలకు చైర్మన్గా రిజర్వుడు అయ్యింది. ఏడు ఎస్సీ రిజర్వ్‌డు వార్డుల్లో మూడు మహిళలకు, 4 ఎస్సీ జనరల్‌గా అయ్యాయి. అంటే ఇక్కడ మహిళ, పురుషుడు పోటీ చేసే వెసులుబాటు ఉంది. అయితే ఈ రిజర్వేషన్లపై పలు అనుమానాలు ప్రజల నుంచి వ్యక్తమవుతున్నాయి. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాల్సి ఉండగా అధికార సర్దుబాటులు జరిగినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఎస్సీ అవుతాయనుకున్న వార్డులు జనరల్ కావడం వెనుక రాజకీయ కోణం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. కానీ ఎస్సీ మహిళా చైర్మన్ రిజర్వుడు, ఎస్సీ మహిళల రిజర్వేషన్లు లాటరీ ద్వారా తీసిన నేపథ్యంలో అందుకు అవకాశం లేదని తెలుస్తుంది.

### వేగంగా మారుతున్న సమీకరణాలు...

ఏదులాపురంమున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. ఇప్పటికే బిఆర్‌ఎస్‌కు ఆయా వార్డులలో బలమైన నాయకులుగా ఉన్నవారు, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుంటున్నారు. అలాగే ఎస్సీలు అధిక సంఖ్యలో కాంగ్రెస్‌లో చేరుతున్నారు. అంతేకాకుండా వలసల ప్రవాహం మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇలా చూస్తే చైర్మన్ పీఠాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకోవాలనే దృఢ లక్ష్యంతో అడుగులు వేస్తున్నట్లుగా తెలుస్తుంది. అయితే పొత్తులలో భాగంగా బిఆర్‌ఎస్,సిపిఎం సూత్రప్రాయంగా నిర్ణయించుకోగా..కాంగ్రెస్ సిపిఐ పొత్తుల చర్చల దశలోనే ఉన్నాయి. ఈ క్రమంలోనే బిఆర్‌ఎస్, సిపిఐ, సిపిఎం మహాకూటమిగా ముందుకు వెళ్లనుందని వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే గనుక జరిగితే ఈ శిబిరం నుంచి చైర్మన్ పీఠానికి బలమైన అభ్యర్థులే బరిలో నిలుస్తారనేది తెలుస్తుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్,సిపిఐ పొత్తు పొడిస్తే ఓలా బిఆర్‌ఎస్, సిపిఐ, సిపిఎం పొత్తులు పొడిస్తే రాజకీయ సమీకరణాలు మరోలా ఉండే అవకాశాలు లేకపోలేదని రాజకీయ విశ్లేషకులు విశ్లేషణ చేస్తున్నారు. ఇదే గనుక జరిగితే చైర్మన్ పీఠం విషయంలో తీవ్ర ఉత్కంఠ నెలకొనే పరిస్థితి కనిపిస్తుంది.

## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవం



ప్రజాపక్షం/మణుగూరు: మణుగూరు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 77 వ గణతంత్ర దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. సోమవారం బొగ్గు ముఠా కార్యాలయం (రజబ్ అలీ) భవనం నందు జాతీయ జెండా ను సీపీఐ మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి ఎగుర చేశారు. ఈ సందర్భంగాఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ లక్ష్మీ నారాయణ, సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ లు హాజరై మాట్లాడుతూ దేశానికి 1947 ఆగస్టు 15 న దేశానికి స్వాతంత్రం వచ్చిందని,దేశం లో రాజ్యాంగం నిర్మాణం కొరకు 13 మందితోకమిటీ ఏర్పాటు చేయడమైనది .కమిటీ చైర్మెన్ గా డా.బిఆర్. అంబేత్కర్ రాజ్యాంగాన్ని రచించి 1950,జనవరి 26 ఆమోదం పొందింది అన్నారు. అనాటి నుండి భారత రాజ్యాంగ హక్కులు దేశంలో అమలు జరుగుతున్నాయని, మనిషికి,హక్కులు భద్రత, విలువలు, న్యాయం, రిజర్వేషన్, ఇలా మన కొరకు సమానంగా ఉండాలని అనేకం రాజ్యాంగంలో పొందుపొరచుకోవం జరిగింది అన్నారు. ఈ దేశం కోసం పోరాడిన మహనీయులను మనం స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తు తరాలకు దేశ ఔన్నత్యాన్ని తెలియజెప్పాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, జిల్లా సమితి సభ్యులు సొందే కుటుంబరావు, సీనియర్ నాయకులు ఎస్కే సర్వర్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల భిక్షం, రైతు సంఘం జిల్లా నాయకులు మంగి వీరయ్య,బొగ్గుముఠా అధ్యక్షులు యాకూబ్, శ్రీకాకుళం వీరమల్లు, కోశాధికారి దాసరి లింగస్వామి జి. రంజిత్, డ్రైవర్ పెద్దరాజు, కనతాల కోటయ్య,గుమస్తాల,నరసింహా రావు,చక్రపాణి,రాజు, యకయ తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలు

పతాకావిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



ప్రజాపక్షం/మణుగూరు: 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మణుగూరు మండలంలోని 14 టైర్ అసోసియేషన్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పాల్గొని జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. పతాకావిష్కరణ అనంతరం జాతీయ గీతం ఆలపించడంతో కార్యాలయ ప్రాంగణం దేశభక్తి నినాదాలతో మార్మోగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ భారత రాజ్యాంగం కార్మికులు, రైతులు, పేదలు సహా ప్రతి వర్గానికి రక్షణ కల్పించే మహత్తర గ్రంథమని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం, సౌభ్రాతృత్వం వంటి విలువలతోనే దేశం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. రవాణా రంగంలో పనిచేస్తున్న డ్రైవర్లు, కార్మికుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిష్కరిస్తోందని, వారి సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు , తోగ్గుడెం సర్పంచ్ మడకం కృష్ణ, గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత , కట్టు మల్లారం సర్పంచ్ జిగిడి ప్రసాద్ , సింగారం మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ గాండ్ల సురేష్ , కూనవరం ఉప సర్పంచ్ కోటుం మనోజ్ కుమార్ , మైనార్టీ అధ్యక్షులు రహీం పాషా, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస్ రెడ్డి , మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య పాల్గొన్నారు.

# వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా



ప్రజాపక్షం/పాల్వంచ : పాల్వంచలో 77వ, గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి. తహశీల్దార్,మండల పరిషత్ అభివృద్ధి అధికారి, డిఎస్‌పి కార్యాలయాలో తహశీల్దార్ దారా ప్రసాద్, ఎంపిడిఓ కుదుముల విజయభాస్కర్‌రెడ్డి, డిఎస్‌పి సతీష్‌కుమార్‌లు జాతీయ జెండాలను ఎగురవేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశం శాస్త్ర, సాంకేతిక రంగాలలో, అభివృద్దిలో ముందుకు పోతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐలు రవికుమార్, నళీన్‌కుమార్, డిటి, ఏపిఓ పోరండ్ల రంగా, కార్యాలయ సూపరిండెంట్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**- కేటిపిఎస్‌లో :** కేటిపిఎస్ 6వ, అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. 5, 6 దశల చీఫ్ ఇంజనీర్ ప్రభాకరరావు జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 90 సంవత్సరాల పాటు జాతీయ నాయకులు చేసిన పోరాట ఫలితంగానే స్వాతంత్రం వచ్చిందన్నారు. అమరుల త్యాగం వృధా పోకుండా మనమంతా కష్టపడుతూ దేశాన్ని అభివృద్దిలో ముందుకు తీసుకుపోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు టి. సత్యనారాయణ, పి. క్రిష్ణ, మోక్షవీర్, డిప్యూటి సిసిఏ పి. రామారావు, ఇంచార్జి ఎస్ఈలు డి. వరప్రసాద్, ఎన్. రాంబాబు, ఎస్‌పిఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ చంద్రశేఖర్, ఆర్ఐ. డి. కిరణ్, వెల్ఫేర్ ఆఫీసర్ భాగం రాధాక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

**- కేటిపిఎస్ కాంప్లెక్స్‌లో :** తెలంగాణ జెన్‌కో కాంప్లెక్స్‌లోని హెచ్82 యూనియన్ కార్యాలయంలో 77వ, గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సంఘం రాష్ట్ర అద్యక్షులు ఆవుల క్రిష్ణారెడ్డి జాతీయజెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వెంపటి అనిల్, అడుసుమిల్లి హనుమంతరావు, మహేశ్వరం శ్రీనివాస్, సాంబ, శివ, రాంబాయి, చెరుకు శ్రీను, శోభ తదితరులు పాల్గొన్నారు.

**- విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణి :** మండల పరిధి దంతెల బోర పాఠశాలలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు ఎం. వెంకటేశ్వర్లు, మిత్రుల సహాయ సహకారాలతో ఎర్రబోరు గ్రామం నుండి పాఠశాలకు వచ్చే 25 మంది విద్యార్థులకు ఏకరూప దుస్తులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోండ్రు ప్రసాద్, తటుకుల మల్లిఖార్జున్, సురేష్, నాగిరెడ్డి, నాభూషణం తదితరులు పాల్గొన్నారు.

**- కిన్నెరసాని గురుకులంలో :** మండల పరిధి కిన్నెరసాని బాలుర గురుకుల పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్యాం కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యపడుతుందన్నారు. విద్యార్థులు కష్టపడుతూ చదువుకొని ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ పి. తిరుపతి, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**- వర్తక సంఘం ఆధ్వర్యంలో :** వర్తక సంఘం ఆద్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.బాపూజీ నగర్ మహాత్మాగాంధీ ఫౌండేషన్ వద్ద, చిన్న శిశుమందిర్, వర్తక సంఘం భవనం వద్ద సంఘం కన్వీనర్ చలవాది ప్రకాష్ జాతీయ జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మేడారం బయలుదేరిన పగిడిద్దరాజు

స్వాగతం పలికిన మేడారం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ సుకన్య





ప్రజాపక్షం/గుండాల : అరెం వంశీయుల ఆరాధ్యదైవం అయిన మేడారం సమ్మక్క భర్త పగిడిద్దరాజు మండల పరిదిలోని యాపలగడ్డ గ్రామంలో ఉన్న గద్దెల వద్దనుండి అరెం వంశస్తులు కాలినడకన పగిడిద్దరాజు పడగలతో సోమవారం మేళతాలాలనడుమ బయలు దేరారు. ముందుగా పగిడిద్దరాజు గద్దెల వద్దకు మేడారం ట్రస్టు బోర్డు చైర్మెన్ అరెం సుకన్య, మాజిచైర్మెన్ లచ్చుపటేల్, సమ్మక్క పూజారి సిద్దబోయిన స్వామి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వాగతం పలికారు. అతిపెద్ద గిరిజన జాతరగా ప్రసిద్ది చెందిన మేడారం సమ్మక్క సారలమ్మజాతరకు గుండాల మండలం యాపలగడ్డలోనే ప్రారంబంకావడం విశేషం. రెండేడ్లకు ఒకసారి జరిగే మహా జాతరకు అరెం వంశానికి చెందిన పగిడిద్దరాజును అరెం వంశీయులు తీసుకెల్లడం అనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ట్రస్టు బోర్డు చైర్మెన్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో యాపలగడ్డలో జరిగే పగిడిద్దరాజు జాతర అబివృద్దికి ప్రత్యేక కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అరెం కాంతారావు, నాగన్న, లక్ష్మి నర్సు, బుచ్చయ్య, అప్పయ్య, అరెం సత్యం, బస్వయ్య, ఇద్దయ్య, చిన్నకాంతారావు, అరెంవంశీయిలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే, సర్పంచ్‌లు











ప్రజాపక్షం/సత్తుపల్లి: దేశానికి గర్వకారణమైన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సోమవారం సత్తుపల్లి పట్టణం తో పాటు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించబడ్డాయి. ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, ప్రజాప్రతినిధుల కార్యాలయాలు జాతీయ పతాకాలతో ముస్తాబయ్యాయి. ప్రతి చోటా దేశభక్తి గీతాలు, జైహో నినాదాలతో ఉత్సవ వాతావరణం నెలకొంది.సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాం పు కార్యాలయం, మున్సిపల్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయం, ఎంపిడిఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ఏసీపీ కార్యాలయం తదితర ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలకు మరింత శోభను చేకూర్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి తన క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందించిన హక్కులు, బాధ్యతలను ప్రతి పౌరుడు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. దేశ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని, ముఖ్యంగా యువత దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని సూచించారు.మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది పాల్గొని జాతీయ గీతాన్ని ఆలపించారు. ప్రభుత్వ శాఖల అధికారులు దేశ సేవకు అంకితభావంతో పనిచేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.అదేవిధంగా సత్తుపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో గ్రామ సర్పంచ్‌లు పంచాయితీ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని జెండాకు వందనం చేసి దేశభక్తిని చాటుకున్నారు. విద్యాసంస్థల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రసంగాలతో కార్యక్రమాలను నిర్వహించారు. ఉపాధ్యాయులు రాజ్యాంగ ప్రాముఖ్యతను, గణతంత్ర దినోత్సవం యొక్క చారిత్రక నేపథ్యాన్ని విద్యార్థులకు వివరించారు.మొత్తంగా సత్తుపల్లి పట్టణం, మండల వ్యాప్తంగా నిర్వహించిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రజలలో దేశభక్తి, ఐక్యత భావాలను మరింత బలపరిచేలా ఘనంగా సాగాయి.

## నూతన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి



ప్రజాపక్షం/పాల్వంచ : సిపిఐ పార్టీ ఏఐటియుసి అనుబంధం పాల్వంచ మండల కార్పెంటర్స్ యూనియన్, మండల బిల్డింగ్ పేయింటింగ్ వర్కర్స్, భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో, వనమా కాలని, జయమ్మ కాలని, పాలకొయ్యతండా, పాల్వంచ పట్టణంలోని పలు డివిజన్‌లలో సోమవారం 77వ, గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సబ్యులు ముత్యాల విశ్వనాధం జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నూతన నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే రద్దు చేయాలన్నారు. సిపిఐ అనుబంధ ఏఐటియుసి కార్మిక సంఘం ( కార్పెంటర్ ) ఆధ్వర్యంలో వివిధ ప్రదేశాలలో నిర్వహించిన గణతంత్ర వేడుకలలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, యూనియన్ గౌరవ అద్యక్షులు వైకుంఠనాథ్, అధ్యక్షులు రావులోజు వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి అద్దంకి జోగేశ్వరాచారి, గౌరవ సలహాదారులు కాసర్ల రామారావు, మడుపు ఉపేంద్రాచారి, ధనుమూరి వీరాచారి, జుజ్జూరి ప్రభాకరాచారి, ఉపాద్యక్షులు సంగోజు వెంకటేశ్వర్లు, మామిళ్ళపల్లి శ్రీనివాసాచారి, శ్రీరాముల వెంకటేశ్వర్లు, కన్నెకంటి వాసు, చిలమ్రి శ్రీనివాసాచారి, పానుగంటి శ్రీనివాసాచారి, వెంకటేశ్వర్లు, రామడుగు రామాచారి, సోమేశ్వరాచారి, నాగరాజు, కాసర్ల రమేష్, పురుషోత్తమాచారి, ఏఐటియుసి రాష్ట్ర నాయకులు బండి నాగేశ్వరరావు, నాయకులు అన్నారపు వెంకటేశ్వర్లు, జకరయ్య, వైఎస్ గిరి, లాల్‌పాషా, కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా రక్తదాన శిబిరం



ప్రజాపక్షం/కారేపల్లి: ఆశ్రమ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం పోలంపల్లి సర్పంచ్ ధరావత్ హేమలత ఆధ్వర్యంలో యుపిఎస్ స్కూల్ నందు నిర్వహించారు. తల సేమియా వ్యాధిగ్రస్తులకు రక్తదానం చేయాలనే ఉద్దేశంతో పోలంపల్లి యువత, సర్పంచ్ ధారావత్ హేమలత ఉమ్మడిగా నిర్ణయించుకొని గణతంత్ర దినోత్సవం రోజున గేట్ పోలంపల్లి తండా విద్యా స్కూల్ నందు మహా మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. రక్తదాన శిబిరంలో సర్పంచ్ హేమలత బాలాజీ స్వయంగా రక్తదానం చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారు. ఉప సర్పంచ్ గుగులోతు సర్వన్ కూడా రక్తదానం చేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ధారావత్ బద్రు నాయక్, అలెం వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కళ్యాణ్, జరుపుల వీరభద్రం( ధోనీ), గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుగులోత్ నవీన్, వార్డు సభ్యులు లావుడియా రమేష్, అజ్మీరా సంపత్, బానోత్ సుభద్ర, ధారావత్ దేవ్‌సింగ్(టీచర్), మదర్ థెరిస్సా సేవా సమితి అధ్యశ్రీఉలు అలోత్ ఉపేందర్, గ్రామ పెద్దలు భూక్య భద్రు, వినాయక్, మునిరామ్, లక్ష్మ ణ్, సూరపాక స్వామి, వర్ష మోహన్, ఈసం సునీత, అలం ప్రభాకర్, లకవాత్ రమేష్, గుగులోత్ వినోద్, బాదవత్ విజయ్, మూడ భావుసింగ్, గుగులోత్ గుణ, బన్నీ గ్రామ పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ప్రజాపక్షం/అన్నపురెడ్డిపల్లి: అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయితీ కార్యాలయం నందు 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి సర్పంచ్ లాకావత్ లక్ష్మీ అధ్యక్షతన వహించారు. గ్రామ కార్యదర్శి యునిస్ ఖాన్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం జాతీయ గీత ఆలా పన చేయడం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్య వచ్చి ఇప్పటికీ 77 ఏళ్లు పూర్తయిందని గడిచిన ఈ 77 ఏళ్ల భారత గణతంత్ర స్వాతంత్ర్యంలో విద్య వైద్యం వ్యవసాయం అదే విధంగా పారిశ్రామిక వివిధ రంగాలలో ఎంతో అభివృద్ధిని సాధించామన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ మారగాని అశోక్, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు బాణావత్ భీముడు, నాయకులు చల్లా పుల్లయ్య, సుగ్గల నరసింహారావు, వడ్డే సత్యం, చల్లా రాంబాబు, పెద్ద గౌండ్ల పుల్లారావు, ఇటుకల హరి, చల్లా రమేష్, నసరుద్దీన్, శరవద్దీన్, వార్డు మెంబర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయితీ కార్యాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా వెంటనే అందించాలి

ప్రజాపక్షం/కారేపల్లి: కారేపల్లి మండల పరిధిలో యాసంగి వరి సాగు చేసిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన యూరియా అందించాలని సిపిఐ పార్టీ అనుబంధ రైతు సంఘం నాయకులు పుచ్చకాయల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సకాలంలో యూరియా అందక రైతులు అనేక అవస్థలు పడుతున్నారని, వారి కష్టాలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే సరిపడా యూరియాను మంజూరు చేయాలని కోరారు. ఇప్పటికే వరి నాట్లు వేసుకున్న రైతులు యూరియా కోసం పడరాన్ని పాట్లు పడుతున్నారని, రైతు వేదికలు, సొసైటీ కార్యాలయం చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నారని తెలిపారు. రైతులు పడుతున్న యూరియా కష్టాలను దృష్టిలో ఉంచుకొని తక్షణమే అవసరమైన యూరియాను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి

**-కలెక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అదనపు కలెక్టర్ శ్రీజ**





**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ తెలిపారు. సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కలెక్టరేట్‌లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా॥ పి. శ్రీజ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించుకున్న తర్వాత దేశ రాజ్యాంగాన్ని రచించుకుని 1950 జనవరి 26న అమల్లోకి తెచ్చుకుని ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా రూపుదిద్దుకుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులంతా కలిసి కట్టుగా పనిచేయాలన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని రాబోయే మున్సిపల్ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎ. పద్మశ్రీ, కలెక్టరేట్ ఏవో కె. శ్రీనివాసరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**ఖమ్మం కార్పోరేషన్ కార్యాలయంలో :**
గణతంత్ర దినోత్సవ సందర్భంగా ఖమ్మం కార్పోరేషన్ కార్యాలయంలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఎగురవేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా కార్యాలయంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమజోహరా, కార్పొరేటర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయంలో :**
77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ప్రత్యేక అధికారి, కలెక్టర్ అనుదీప్‌దురిశెట్టి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ప్రజలకు, అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో బ్యాంకు అధికారులు, సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.





**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో :**
77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ ఎగురవేశారు. ఈ వేడుకల్లో ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి పాల్గొన్నారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ ఎంఎల్‌సిలు, ఎంఎల్‌ఎలు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మి నారయణ, కొండబాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో :**
బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గణ తంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంఎల్‌సి, పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, వివిధ మండలాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మంత్రి తుమ్మల క్యాంపు కార్యాలయంలో :**
రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, మాజీ ఎంఎల్‌సి బాలసాని లక్ష్మి నారాయణ, జిల్లా మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, పలువురు కార్పొరేటర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఏఎంసి కార్యాలయంలో :**
ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఎఎంసి ఛైర్మన్ యరగర్ల హన్మంతరావు, మార్కెట్ కమిటీ కార్యదర్శి ప్రవీణ్‌కుమార్, పాలకవర్గ సభ్యులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు



**ప్రజాపక్షం/చింతకాని :** విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభకు గాను చింతకాని మండలంలోని వివిధ శాఖల అధికారులకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసాపత్రాలు అందజేశారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వారికి ప్రశంసాపత్రాలు అందజేసి అభినందించారు. ప్రశంసాపత్రాలు అందుకున్న వారిలో నీటిపారుదల శాఖ చింతకాని సబ్‌డివిజన్ 2 అధికారులు డిప్యూటీఈఈ రాంప్రసాద్, ఏఈఈ టి సురేష్, వర్క్ ఇన్స్‌పెక్టర్ సురేష్, రెవెన్యూ శాఖ లో గిర్దావర్1 జగదీష్ ఉన్నారు. ఈ సందర్భంగా అవార్డులు అందుకున్న అధికారులకు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/రఘునాథపాలెం :** 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను రఘునాథపాలెం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. సోమవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఎంపిడివో అశోక్‌కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించిన రోజును పురస్కరించుకుని గణతంత్ర దినోత్సవ వేడుకలను జరుపుకుంటారని ఆయన తెలిపారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని తహసీల్దార్ శ్వేత ఆవిష్కరించారు. పోలీస్ స్టేషన్ వద్ద సిఐ ఉస్మాన్ షరీఫ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, సొసైటీల వద్ద గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ సుధాకర్‌రెడ్డి, యుడిసి రాజశేఖర్, ఎల్‌డిసి వంశీ, ఏపివో పద్మయ్య నాయుడు, ఈసి దీపక్, కంప్యూటర్ ఆపరేటర్ మహేష్, రవికుమార్, సిబ్బంది పాషా, పలు గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సొసైటీ కార్యదర్శులు, హెచ్‌ఎంలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ బోనకల్ :** బోనకల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బానోతు జ్యోతి, పంచాయతీ కార్యాదర్శి కోల రరాజేశ్వరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాలాపన నిర్వహించారు. అనంతరం సర్పంచ్ జ్యోతి మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, స్వేచ్ఛలను కల్పించిందని పేర్కొన్నారు. రాజ్యాంగ విలువలను కాపాడుకుంటూ దేశాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని అన్నారు. అనంతరం బోనకల్ మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో, ప్రాథమిక పాఠశాలలో, కస్తూర్బా పాఠశాలలో, రైతు వేదికలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనాభివృద్ధికి పునరంకితమవుదాం

**- జాతీయ జెండా ఎగురవేసిన ఐటిడిఏ పిఓ రాహుల్**





**ప్రజాపక్షం/భద్రాచలం :** ఈ గణతంత్ర వేళ గిరిజనాభివృద్ధికి పునరాంకితం అవుతున్నట్లు ఐటిడిఏ పిఓ బి రాహుల్ తెలిపారు. భారత 77వ గణతంత్ర దినోత్సవ వేడుక భద్రాచలం ఐటిడిఏలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిఓ బి రాహుల్‌జాతీయ జెండాను ఎగురవేశారు. ఆనంతరం మాట్లాడుతూ గిరిజనాభివృద్ధి కోసం ఏర్పాటైన ఐటిడిఏల ద్వారా గిరిజనులకు మేలు చేకూరే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మేలే చేసే దిశగా కృషి చేస్తున్నామని, గిరిజన రైతులకు మేలు చేసే దిశగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం అర్హత గల గిరిజన రైతులకు హక్కు పత్రాలు అందించామని, పోడు భూముల్లో సాగు చేసుకుందునేందుకు గానూ బోరుబావులు, త్రిఫేస్ విద్యుత్ సదుపాయాన్ని కల్పించినట్లు చెప్పారు. ఏజెన్సీలో విద్యావైద్యానికి పెద్దపీత వేస్తున్నామని, గిరిజనుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా మారుమూల గ్రామాల్లో సైతం వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఆరోగ్య చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అనంతరం వివిధ గిరిజన ఆశ్రమ పాఠశాలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన ఆయన వారిని అభినందించడంతో పాటు చదువులతో పాటు కళలు, ఆటపాటల్లో విద్యార్థులు ముందుండాలని ఆకాంక్షించారు. అదే విధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రసంసా పత్రాలు అందించి అభినందించారు. ఈ కార్యక్రమలో ఏపిఓ జనరల్ డేవిడ్ రాజ్, డిడి అశోక్, ఏఓ సున్నం రాంబాబుతో పాటు పలు శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



**సబ్ కలెక్టర్, ఏఎస్‌పి :** స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ఠ, ఏఎస్‌పి కార్యాలయంలో ఏఎస్‌పి విక్రాంత్ కుమార్ సింగ్ జాతీయ జెండాలు ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్, ఏఎస్‌పి కార్యాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# జిల్లా ఆరోగ్యశాఖలో ఉత్తమ అధికారిగా రాజశేఖర్ గౌడ్



**ప్రజాపక్షం/ఖమ్మం వైద్యవిభాగం:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా ఆరోగ్యశాఖలో ఉత్తమ సేవలు, అత్యుత్తమ జిల్లా ఆరోగ్య అధికారిగా గుర్తింపు పొందిన, డిస్ట్రిక్ కో ఆర్డినేటర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్ గౌడ్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా ప్రతిష్టాత్మక అవార్డు సోమవారం అందుకున్నారు. నిరంతర సేవ, నిబద్ధత, దృఢమైన నాయకత్వంతో ప్రజారోగ్య రంగంలో తనదైన ముద్ర వేసుకున్న అధికారిగా రాజశేఖర్ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఉద్యోగాన్ని కేవలం ఒక అధికారిక బాధ్యతగా కాకుండా ప్రజాసేవగా భావిస్తూ, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయి వరకు సమర్ధవంతగా అమలు చేయడంలో ఆయన విశేష కృషి చేశారు. ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ, ప్రజా ఆరోగ్య సమస్యలపై నిరంతంరం తనదైన శైలిలో అధ్యయనం చేస్తూ ప్రజల మన్ననలను పొందాడు. పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న మెరుగైన వైద్యం అందించాలనే సంకల్పంతో నిత్యం క్షేత్రస్థాయిలో ప్రజాఆరోగ్య వ్యవస్థను మెరుగు పరిచేందుకు తనవంతు కృషి చేశారు. ఉత్తమ అధికారి ఎంపిక కావడం పట్ల జిల్లా ప్రముఖులు, రాజకీయ నాయకులు, మేధావులు హార్షం వ్యక్తం చేశారు.

# రాజ్యాంగ పరిరక్షణతోనే ప్రజాస్వామ్యానికి భద్రత

**- ఎంఎల్ఏ కూనంనేని**
**- సిపిఐ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర వేడుకలు**





**ప్రజాపక్షం/ కొత్తగూడెం :** రాజ్యాంగ పరిరక్షణతోనే ప్రజాస్వామ్యానికి భద్రత ఉంటుందని, ప్రస్తుత పరిస్థితిలో ప్రజా స్వామ్యాన్ని పరిరక్షించుకునే బాధ్యత ప్రతీ భారతీయునిపై ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎంఎల్ఎ కూనంనేని సాంబశివరావు అన్నారు. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా సిపిఐ ప్రజా సంఘాలు, పంచాయితీ పాలక వర్గాలు, ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు గ్రామ పంచాయితీకార్యాలయాలు, కార్మిక అడ్డాలు, బస్తీ సెంటర్లు, పార్టీ కార్యాలయాల్లో పర్యటించి జాతీయ పతానకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ డా.బిఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగం వల్లే దేశంలోని అణగారిన వర్గాలకు హక్కులు లభిస్తున్నాయని చెప్పారు. ఆ రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతీ పౌరునిపై ఉందని పేర్కొన్నారు. కార్మికుల హక్కుల కోసం, ప్రజా స్వామ్య విలువల పరిరక్షణకు రాజీలేని పోరాటాలు చేస్తామనిఈ సందర్భంగా కూనంనేని పునరుద్ఘాటించారు. దేశం సంగ్రతకు, భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీతగా నిలిచే గణతంత్ర స్ఫూర్తిని ప్రతీ ఒక్కరూ చాటాలని పిలునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లోని సామాన్య ప్రజల నుంచి పట్టణాల్లోని కార్మికుల వరకరు అందరికీ సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళీ, కందుల భాస్కర్, దుర్గరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, భూక్య ధస్రు ఎస్కే ఫహీమ్, జిల్లా సమితి సభ్యులు, నాయకులు వంగ వెంకట్, నేరెళ్ల రమేష్, గెద్దాడు నగేష్, యూసుఫ్, ధర్మరాజు, సత్యనారాయణ చారి, రత్నకుమారి, షాహీమ్ విజయలక్ష్మి, కైసర్, మిర్యాల రాము తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు








**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :**గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఘనంగా నిర్వహించారు. 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాలల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

**సర్వజ్ఞ పాఠశాలలో :**

ఖమ్మం నగరంలోని వీడియోస్ కాలనీలో గల సర్వజ్ఞ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని పాఠశాల డైరెక్టర్ ఆర్‌వి నాగేంద్రకుమార్ ఆవిష్కరించారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.

**బ్లూమింగ్ మైండ్స్ పాఠశాలలో :**

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఖమ్మం నగరంలోని బల్లేపల్లిలో గల బ్లూమింగ్ మైండ్స్ సెంట్రల్ స్కూల్, జూనియర్ కళాశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని పాఠశాల కరస్పాండెంట్ పి. అశోక్‌రెడ్డి ఆవిష్కరించారు. విద్యార్థులు మహనీయుల వేషధారణలతో ఆకట్టుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

**స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్‌లో :**

ఖమ్మం నగరంలోని శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మహనీయుల చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో అలరించారు. సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు సందడి చేశారు. డైరెక్టర్ కొండా కృష్ణవేణి , ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**న్యూవిజన్ పాఠశాలలో :**

న్యూవిజన్ పాఠశాలలో 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని పాఠశాల డైరెక్టర్ సిహెచ్ కార్తీక్ ఆవిష్కరించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. డైరెక్టర్ స్ఫూర్తి, ప్రిన్సిపాళ్లు అబాద్‌అలీ, మైఖేల్, ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**త్రివేణి పాఠశాలలో :**

గణతంత్ర దినోత్సవ వేడుకలను త్రివేణి పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రముఖ గుండె వైద్య నిపుణులు హర్ష తేజ , విశిష్ట అతిథిగా ఆర్మీలో సేవలు అందించిన జి. వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఎన్‌సిసి విద్యార్థులు నిర్వహించిన పిరమిడ్ షో ఆకట్టుకుంది. పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# కొండాయిగూడెం వాసి మామిడిపల్లి సత్యనారాయణ మృతి

**సందర్శించి సంతాపం తెలిపిన సిపిఐ నాయకులు**



**ప్రజాపక్షం/మణుగూరుః** మణుగూరు మండల కొండాయిగూడెం గ్రామానికి చెందిన మామిడి పల్లి శ్రీను తండ్రి మామిడి పల్లి సత్యనారాయణ సోమవారం ఉదయం మృతి చెందారు. విషయం తెలియగానే సిపిఐజిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు, పూలమాల వేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మణుగూరుమండల, పట్టణకార్యదర్శి లు జక్కుల రాజబాబు, దుర్గ్యాల సుధాకర్, మాజీ ఎంపీపీ ఎడారి రమేష్, సీపీఐ మణుగూరు మండల సహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, మాజీ సర్పంచ్ బాడిస సతీష్, మధర్, శంకర్, ఎళ్లరావు, వెంకటేశ్వర్లు, శ్రీను వెంకన్న, లింగయ్య వినోద్ లు సందర్శించి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యుల ను ఓదార్చారు.

# సిఎస్‌ఆర్ సమ్మిట్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**ప్రజాపక్షం/భద్రాచలం :** వివిధ ఆదివాసీ గ్రామాల్లో కార్పోరేట్ సంస్థల ద్వారా మౌళిక వసతుల కల్పనకు నేడు జరిగే సిఎస్‌ఆర్ సమ్మిట్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర జితేష్ వి పాటిల్ తెలిపారు. సోమవారం ఐటిడిఏ ప్రాంగణంలోని గిరిజన భవన్‌లో ఆయన ఐటిడిఏ పిఓ రాహుల్‌తో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. సిఎస్‌ఆర్ ప్రతినిధులు పాలసీ మేకర్స్ డవలెప్మెంట్ పార్టనర్స్ ఈ సమ్మిట్‌కు హాజరవుతున్నారని తెలిపారు. అధికారులంతా సిఎస్‌ఆర్ సమ్మిట్ విజయవంతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ జనరల్ డేవిడ్ రాజ్, డిఆర్డిఓ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, తహశిల్దార్ దనియాల వెంకటేశ్వర్లు, ఆర్ఐ కీర్తి, గ్రామ పంచాయితీ ఇఓ శ్రీనివాస్, జేడిఎం హరికృష్ణ, ఏపిఎం ప్రసాద్‌తో పాటు పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర వేడుకలు..



**ప్రజాపక్షం/జూలూరుపాడుః** జూలూరుపాడు మండలంలో 77వ భారత గణతంత్ర వేడుకలను వాడ వాడలా సోమవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా జాతీయ జెండాలు ఎగురవేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, పలు కూడళ్ల వద్ద ప్రజా ప్రతినిధులు జెండా వందనం చేశారు. పాపకొల్లు క్రాస్ రోడ్డు వద్ద ఏఐటీయుసీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కామ్రేడ్ చంద్ర నరేద్ర కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించి ఘనతంత్రం దినోత్సవశుభాకాంక్షలు తెలిపారు. అలాగే, వెంగన్నపాలెం సర్పంచ్ అంగోతు రామారావు పంచాయతీ కార్యాలయంలో జెండా ఎగురవేశారు. కాగా, చంద్రుగొండ క్రాస్రోడ్ వద్ద ఆటో అడ్డాలో నాయకులు జెండా ఆవిష్కరణ చేసారు. ప్రతథమిక పాఠశాల ఆవరణలో హెడ్ మాస్టర్ లక్ష్మి నర్సయ్య జెండా ఆవిష్కరించారు. మండలంలో, గ్రామాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా జరిగాయి.తహసీల్దార్ కార్యాలయంలో,రేంజ్ కార్యాలయంలో, పోలీస్ స్టేషన్ లో, ఎంపీడీఓ కార్యాలయంలో జెండాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఉత్తమ సేవా పతకాలకు ఎంపికైన అధికారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తహసీల్ధార్ కార్యాలయంలో తహసీల్ధార్ కేఆర్‌కే ప్రసాద్, ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మేడ ప్రసాద్‌లతో పాటు, 18 గ్రామ పంచాయితీ కార్యాలయాల ఆవరణలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, కార్యదర్శులు జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బానోత్ సరోజ, ఉప సర్పంచ్ అప్పిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్తులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా స్థానిక శాంతి విద్యానికేతన్ పాఠశాలలో కరస్పాండెంట్ గొడపర్తి రాంబాబు, ఛైర్మన్ సునీతలు జెండా ఆవిష్కరణ చేసిన అనంతరం నవంబర్ 14 బాలల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. పాఠశాలలో మెరిట్ సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/అశ్వాపురం:** అశ్వాపురంలోని ఎమిలి స్కూల్‌లో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ములకలపల్లి గోపినాథ్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారని, ప్రతి సంవత్సరం జనవరి 26న భారత గణతంత్ర దినోత్సవంగా జరుపుతారని తెలిపారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి 1935 బదులు భారత రాజ్యాంగం దేశ పరిపాలనకు మార్చడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారన్నారు. భారత రాజ్యాంగ సభలో 1949 నవంబర్ 26న రాజ్యాంగ ఆమోదం పొందగా దీనిని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అధ్యక్షతన జరిగిందని ఆయన రచించిన రాజ్యాంగాన్ని ఇప్పుడు భారతదేశం స్వతంత్ర గణతంత్రంగా ఆవిర్భవించేందుకు 1950 జనవరి 26లో దీనిని ఒక ప్రజాతంత్ర పరిపాలన పద్ధతిలో పాటుగా అమలులోకి తీసుకురావాలని నిర్ణయించారన్నారు. అందుకు గాను మనకు సంపూర్ణ స్వతంత్ర పరిపాలన వచ్చిందని అన్నారు. అనంతరం పిల్లలకు సాంస్కృతిక నృత్యాలు, పలు దేశీయుల వేషధారణలు కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థిని, విద్యార్థులకు క్రీడల నిర్వహించి పోటీలలో గెలుపొందిన బాల బాలికలకు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# వివిపాలెం సొసైటీ సేవలు ప్రశంసనీయం




**-కేంద్ర మంత్రి మురళీధర్ మోహన్**

**-గణతంత్ర వేడుకలకు సిఈవోకు ప్రత్యేక ఆహ్వానం**

**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** కేంద్ర ప్రభుత్వ పథకాల అమలులో వి. వెంకటాయపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఢిల్లీలో జరిగే రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనేందుకు సొసైటీ సిఈవో ఐతగాని తిరుపతిరావు ప్రత్యేక ఆహ్వానం అందుకున్నారు. సోమవారం ఢిల్లీలో జరిగిన 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వి. వెంకటాయపాలెం సొసైటీ సిఈవో ఐతగాని తిరుపతిరావు ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు. ఢిల్లీలో లలిత్ హోటల్‌లో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన సహకార సమృద్ధి వికసిత్ భారత్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర సహకార శాఖ మంత్రి మురళీధర్ మోహన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ వికసిత్ భారత్ లక్ష్య సాధనలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు కీలక భూమికి పోషించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను రైతులకు చేరవేయడంలో సొసైటీలు అందిస్తున్న సేవలు ఎనలేనివన్నారు. వి. వెంకటాయపాలెం సొసైటీలో కేంద్ర ప్రభుత్వ పథకాలైన సిఎస్‌సి కేంద్ర నిర్వహణ, డిజిటలైజేషన్, కిసాన్ సమృద్ధి, గోడౌన్ల నిర్వహణ ఎంతో ప్రశంసనీయమని ఈ సందర్భంగా సిఈవో ఐతగాని తిరుపతిరావును అభినందించారు. సొసైటీలను మరింత బలోపేతం చేస్తూ ఆధునీక సాంకేతికతను ఉపయోగించి రైతులకు మరింత సేవలను అందించాలని తెలిపారు. ఎర్రకోటలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో సిఈవో ఐతగాని తిరుపతిరావు పాల్గొన్నారు. రిపబ్లిక్ డే వేడుకల్లో ప్రత్యేక ఆహ్వానం అందుకోవడం ఎంతో సంతోషంగా ఉందని సిఈవో తిరుపతిరావు తెలిపారు. రైతులకు మరింత సేవ అందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా నుంచి వి. వెంకటాయపాలెం సొసైటీకి మాత్రమే ఆహ్వానం అందింది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల సహకార సంఘాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ విలువలు కాపాడితేనే ప్రజాస్వామ్య వ్యవస్థకు బలం

**గణతంత్ర వేడుకల్లో ఎమ్మెల్యే జారే**






**ప్రజాపక్షం/ అశ్వారావుపేట :** రాజ్యాంగ విలువలు కాపాడితేనే ప్రజాస్వామ్య వ్యవస్థ బలంగా ఉంటుందని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ తెలిపారు. అశ్వారావుపేట నియోజకవర్గ కేంద్రంలోని ప్రభుత్వ క్యాంపు కార్యాలయం, వ్యవసాయ కళాశాల, వివిధ ప్రెస్ క్లబ్‌లలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని ప్రజా స్వామ్య వ్యవస్థ బలంగా ఉండాలంటే ప్రతిపౌరుడు రాజ్యాంగ విలువలను పాటించాలన్నారు. స్వాతంత్ర కోసం పోరాడిన మహనీయులు త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయాలు కొనసాగించడం ప్రతిఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. అనంతరం భద్రాచలం రోడ్డులో ప్రజల సౌకర్యార్థం నిర్మించిన ఆధునిక పబ్లిక్ టాయిలెట్స్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా పరిశుభ్రతకు పెద్దపీట వేస్తున్నామని, ముఖ్యంగా మహిళలు, ప్రయాణీకులు, వ్యాపారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలోఉంచుకుని ఈ సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొని ఆధునిక వ్యవసాయయాంత్రిక పనిముట్లను రైతులకు పంపిణీ చేశారు. వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం పెరిగితే రైతులకు తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. అనంతరం ఆదర్శరైతులతో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు అవలంభిస్తూ ప్రకృతి పరిరక్షణకు తోడ్పడుతున్న రైతులను ప్రత్యేకంగా అభినందించారు. రసాయన ఎరువులు వినియోగం తగ్గించి సేంద్రీయ సాగు ద్వారా నాణ్యమైన పంటలు పండిస్తున్న రైతులు సమాజానికి ఆదర్శమని పే ర్కొంటూ వారికి శాలువాలు కప్పి సన్మానించారు. ఇందిరమ్మ ప్రభు త్వం వ్యవసాయాన్ని ప్రాధాన్యత రంగంగా తీసుకుని రైతుల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మార్గదర్శకత్వంలో రాబోయే రోజుల్లో రైతులకు మరిన్నీ సంక్షేమ పథకాలు, ఆర్థిక సహాయం మౌలిక వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్, మండల అధికారులు, వ్యవసాయశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీనాయకులు, కార్యకర్తలు, రైతులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# బార్ అండ్ రెస్టారెంట్ల నుంచే బెల్ట్ షాపులకు మద్యం సరఫరా..!

**నిర్వాహకుల తీరుపై అధికారులు మౌనం ఎందుకు..?**






**ప్రజాపక్షం/వైరా :** వైరా మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వం రెండు బార్ అండ్ రెస్టారెంట్‌లకు అనుమతి ఇచ్చింది. కాని ఇప్పుడు ఆ బార్ అండ్ రెస్టారెంట్ వైన్ షాపులా మారిందనే చెప్పవచ్చును. వైన్ షాపుల మాదిరిగానే వ్యాపార లావాదేవీలను కొనసాగిస్తున్నారు. బార్ అండ్ రెస్టారెంట్లు నుండే బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తున్నారనే ఆరోపణలు సైతం వినిపిస్తున్నారు. బార్ అండ్ రెస్టారెంట్‌లకు వైన్ షాపుకు తేడా ఏమిటి, ఎందుకు విడివిడిగా ప్రభుత్వం టెండర్లను పిలిచింది. బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు వారికి వచ్చిన టెండర్ ప్రకారమే వ్యాపార సముదాయం కొనసాగించాలి. కాని అలాకాకుండా బార్ అండ్ రెస్టారెంట్‌కి వైన్ షాపుల రోడ్డుకు గేట్లు పెట్టి మద్యం విక్రయాలు చేయడం ప్రభుత్వ నిబంధనేనా, వైన్ షాపుల ఓపెన్ కౌంటర్ పెట్టి మద్యం విక్రయాలు నిర్వహిస్తున్నారు. ఇలా మద్యం విక్రయాలు నిర్వహించుకోవడానికి అనుమతి ఎక్సైజ్ అధికారులు ఇచ్చారా. తెలంగాణ రాష్ట్రంలో బార్ అండ్ రెస్టారెంట్లు వైన్ షాపు మాదిరిగా నిర్వహించవచ్చని ప్రభుత్వం ఏమైనా ఆదేశాలు ఇచ్చిందా, గత కొన్ని రోజులుగా వైరాలో వైన్ షాపులను తలపించే విధంగా బార్ అండ్ రెస్టారెంట్ నిర్వాహకులు విక్రయాలు చేస్తుంటే సంబంధిత ఎక్సైజ్ అధికారులకు ఇది కనిపించడం లేదా, బార్ అండ్ రెస్టారెంట్ల నుండి బెల్టు షాపులకు మందు తరలించవచ్చా? ఎందుకు ఎక్సైజ్ అధికారులు మౌనం పాటిస్తున్నారు. వారి మౌనం ఎవరి కోసం, బెల్టు దందా బహిరంగంగానే కొనసాగుతున్న ఎందుకు మౌనం పాటిస్తున్నారు. ఇప్పటికే వైరాలో ఎక్సైజ్ అధికారుల తీరు పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఇదేంటి సారూ...**

ఖమ్మం జిల్లా ఎక్సైజ్ కమీషనర్ వైరాలో పరిస్థితులు ఇదేంటి సారు, వైన్ షాపుల బార్ అండ్ రెస్టారెంట్ల, బెల్టు షాపులు విచ్చలవిడిగా నిర్వహణ వీటిపై చర్యలు తీసుకునే బాధ్యత అధికారులకు లేదా, జరా మీరు వైరా మండలంలోని బెల్టు షాపులపై అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు మీరైనా జర చర్యలు చేపడతారా.

# ఐజెయు ఆధ్వర్యంలో గణతంత్ర వేడుకలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** గణతంత్ర దినోత్సవ వేడుకలను టియుడబ్ల్యూజె (ఐజెయు) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. 77వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా సోమవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో టియుడబ్ల్యూజె (ఐజెయు)జిల్లా ప్రధాన కార్యదర్శి మైసా పాపారావు హాజరై మాట్లాడారు. భారత రాజ్యాగం ఇచ్చిన స్ఫూర్తితో జర్నలిస్టుల హక్కుల సాధనకు, సమస్యల పరిష్కారానికి యూనియన్ ఆధ్వర్యంలో కృషి చేస్తామన్నారు భారత రాజ్యాంగం ఇతర ప్రజాస్వామిక దేశాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. మహనీయులు చూపిన బాటలో ప్రతి ఒక్కరూ పయనించాలన్నారు. ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నామ పురుషోత్తం తొలుత జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, సీనియర్ నాయకులు మోహినుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు పసుపులేటి సత్యనారాయణ, నగర కోశాధికారి ఏలూరి వేణు, యూనియన్ నాయకులు మేడి రమేష్, శివాజీ, రామారావు, అశోక్, నాగేశ్వరరావు, మందా వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామాలయాన్ని దర్శించుకున్న హీరో బాలఆదిత్య



**ప్రజాపక్షం/భద్రాచలం :** శ్రీ సీతారామ చంద్ర స్వామివారి ఆలయాన్ని ప్రముఖ సినీ నటుడు బాల ఆదిత్య కుటుంబ సమేతంగా సోమవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు అర్చకులు ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలోని స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీ తాయారమ్మ, అభయాంజనేయ స్వామి వారి ఆలయాలను దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/ములకలపల్లి:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల, ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలో సోమవారం 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, గ్రామ పంచాయితీలో సర్పంచులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** భారతదేశంలో ప్రజలంతా స్వేచ్ఛగా జీవిస్తున్నారంటే మహనీయుల త్యాగాల ఫలితమే అని స్వాతంత్ర సంగ్రామంలో ఎం దరో మహనీయులు ప్రాణ త్యాగాలతో భారతదేశానికి బ్రిటిష్ వారి చెరనుంచి విభక్తి చేసి భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చారని మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా 77వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, తాహసిల్దార్ కార్యాలయంలో తహాహసిల్దార్ లూథర్ విల్సన్, వ్యవసాయ కార్యాలయాల్లో ఏవో సీతారామరెడ్డి, ఐకెపిలో, ఏపీఎం సంపత్ కుమార్, సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వసుంధర జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్‌కే సిలార్ సాహెబ్, డిప్యూటీ తహాసిల్దార్ సుధీర్, ఏపీవో నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

# ఏవోకు ఉత్తమసేవ ప్రశంసాపత్రం



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** ప్రభుత్వాధికారులు విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించినప్పుడే అధికారులకు మంచి గుర్తింపు లభిస్తుంది తిరుమలాయపాలెం మండలంలో మండల వ్యవసాయ అధికారి నా రెడ్డి సీతారామరెడ్డి రైతులకు ఉత్తమ సేవలు అందించడం ద్వారా గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్ ద్వారా ఉత్తమ సేవ ప్రశంస పత్రాన్ని ఆయన అందుకున్నారు. మండలంలోని రైతులకు ఎన్నో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ రైతులు పండించే పంటలకు సలహాలు సూచనలు చేస్తూ ఎన్నో సేవలు అందించి ప్రభుత్వాలు అందిస్తున్న రాయితీలను రైతులకు వివరిస్తూ ఎప్పటికప్పుడు రైతు ప్రోత్సాహకాలు అందే విధంగా ఎంతో కృషి చేశారు. అదే విధంగా మండలంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటుంటే సొసైటీల గ్రామ పంచాయతీల ద్వారా పక్కా ప్రణాళికతో పంటలు సాగుచేసిన ప్రతి రైతుకు యూరియా అందించేందుకు కృషి చేశారు. అన్ని విషయాల్లో ఏవో సీతారామరెడ్డిని రైతులు ఎంతో ఉత్తమ అధికారిగా అభివర్ణించారు. ఆయన ఉత్తమ సేవలను గుర్తించి ఆయనకు ఉత్తమ సేవ ప్రశంస పత్రం ఇవ్వడం రైతులు తోటి సిబ్బంది సంతోష వ్యక్తం చేశారు.